1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, మండల ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్,శౌరి నాయక్, హచ్చు నాయక్, నాగేందర్ నాయక్, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-త్రిపురారం




మండలకేంద్రంలో గృహజ్యోతి కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ అనుముల పాండమ్మ ,జెడ్పీటీసీ భారతి ప్రారంభించారు. విద్యుత్ అధికారులతో కలిసి జీరో బిల్లును ఇంటి యజమానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రవీందర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చి రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్ ,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కసి రెడ్డి నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పి.బి రవి,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ స్థానంపై...

బీఆర్ఎస్‌లో రాజుకుంటున్న వేడి

నల్గొండ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్ లో పైరవీలు మొదలయ్యాయి. శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డికి టికెట్ విషయంలో అధిష్టానం నుంచి కొంత స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది.

- నల్గొండ బరిలోకి దిగేది ఎవరు..?
- టికెట్ హామీ పొందారా..!!



.నవతెలంగాణ -నల్లగొండ టౌన్

నల్గొండ లోక్ సభాస్థానానికి జరుగనున్న ఎన్నికల ముచ్చట్లు బీఆర్ఎస్‌లో ఊపందుకున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో రెండు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాల నుంచి మొన్నటి వరకు కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించింది. ఆ పార్టీ నుంచి 2019 ఎన్నికల్లో ఎంపీలుగా విజయం సాధించిన ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించి కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. దీంతో వారిద్దరూ తమ ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. ఈ జిల్లాలోని రెండు ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ ఇప్పటి వరకు ఒకే ఒక్కసారి భువనగిరి ఎంపీ సీటు నుంచి 2014 ఎన్నికల్లో విజయం సాధించింది. గత 2019 ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసినా అపజయమే మిగిలింది. దీంతో ఈసారి జరుగనున్న ఎన్నికల్లో విజయంపై కన్నేసింది.

నల్గొండ బరిలోకి దిగేది ఎవరు

నల్గొండ ఎంపీ స్థానం నుంచి ఈసారి పోటీకి ఎవరు దిగుతారు? ఎవరిని టికెట్ వరిస్తుంది? అన్న అంశాలు ఇప్పుడు బీఆర్ఎస్ లో జోరుగా సాగుతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో ఈ జిల్లాలో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను కేవలం ఒక్క స్థానం (సూర్యాపేట)లో మాత్రమే విజయం సాధించింది. నల్గొండ పార్లమెంటు సీటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ చేతిలో ఉంది కేవలం సూర్యాపేట మాత్రమే. మిగిలిన కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గాలు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. దీంతో ఈసారి నల్గొండ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయడమే బీఆర్ఎస్ కు సవాలుగా మారింది. అయితే, శాసన సభ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు మధ్య వ్యత్యాసం ఉంటుందని ఎమ్మెల్యేలు లేకున్నా గత లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ గెలిచిన ఉదంతాలను ఉదహరిస్తున్నారు. దీంతో ఈసారి ఎంపీగా పోటీ చేయాలని, విజయం సాధించాలన్న అంచనాతో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ప్రస్తుతం పార్టీ వర్గాల్లో ప్రధానంగా ప్రచారంలో ఉన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి పేరు వినిపిస్తోంది.

టికెట్ హామీ పొందారా..

శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన రాజకీయ వారసునిగా తన కుమారుడు అమిత్ రెడ్డి రాజకీయ అరంగేట్రానికి చానాళ్లుగా ప్రణాళికలు వేస్తున్నారు. గత శాసన సభ ఎ న్ని క ల సమయంలోనూ ఆయన తన తనయుడికి మునుగోడు టికెట్ కోసం ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేలు అందరికీ టికెట్లు ఇవ్వడంతో అవకాశం దక్కలేదు. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అమిత్ రెడ్డికి పరిచయాలు పెరిగేందుకు దాదాపు రెండేళ్లకు పైగా తమ ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లోకి పంపించారు. శాసన సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి తన తనయుడిని వెంట తీసుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిసి వచ్చారు. ఈ సందర్భంగానే అటు అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమిత్‌కు నల్గొండ ఎంపీ టికెట్ విషయంలో కొంత స్పష్టత ఇచ్చి పనిచేసుకోమని సూచించారని తెలుస్తోంది. ఈ కారణంగానే డిసెంబరు 31వ తేదీన గుత్తా అమిత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మర్చి లో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి షెడ్యూలను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని భావిస్తూ క్షేత్రస్థాయిలో అప్పుడే ఏర్పాట్లు చేసుకుంటున్నారని చెబుతున్నారు. మరో వైపు ఇంకొందరు నాయకులు సైతం నల్గొండ ఎంపీ టికెట్ పై ఆశలు పెట్టుకుని అధినాయకత్వాన్ని కలిసి హామీ పొందే పనిలో ఉన్నారని తెలుస్తోంది.

ఒకరిపై మరొకరు ఆరోపణలు కాదు...



- ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి
- విలేకర్ల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం కాదు.... ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు కార్మికులు సామాన్య ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారపాలక పక్షాలు ప్రతిపక్షాల పార్టీలు వాటి సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. చెరువులు, కాలువలు ఎండిపోతున్నాయని దాని ఫలితంగా పంట పొలాలు నీళ్ల లేక ఎండిపోతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్ల లేకపోయినప్పటికీ కుడికాలువకు మూడు టీఎంసీలు నీటిని విడుదల చేయడం సరికాదన్నారు ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్నా కాపాడలేని ప్రభుత్వం కుడికాలువకు నీటిని విడుదల చేసుకుంటుంటే ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో తిరుగాలన్నారు. పంటల బీమా అమలు కాకపోవడం నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని దానికి సమయం దగ్గర పడుతున్నందున వెంటనే ఆ గ్యారంటీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన రెండు పథకాలు కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పండు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

- సినీ నటుడు సుమన్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని సినీ నటుడు సుమన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ అకాడమీ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు కరాటే బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు అవుతుందని దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు, మహిళలు కరాటే నేర్చుకున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ప్రాంతంలో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మహిళలకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరిక దారుఢ్యానికి దోహదపడు తుందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వయసుల వారు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు కూడా కుల మతాలకు అతీతంగా నడవాలని కులాల చిచ్చుపెట్టి ప్రజల్లో వైశ్యమ్యాలను సృష్టించవద్దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఇప్పటివరకు 800 సినిమాల్లో నటించాలని తెలుగులో 100 సినిమాలు పూర్తి చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు సైదులు, రామకృష్ణ నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వేసవిలో తాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలి

- మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీరు పెట్టాలి
- ఉపాధి హామీ కింద వీలైనంత ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వేసవి కారణంగా గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిచందన దాసరి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు సూచనలను చేస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్లను పూర్తిగా ప్రత్యేక అధికారులు వారి నియంత్రణలో ఉంచుకోవాలని, ప్రతి గ్రామానికి తాగునీటి వనరులను గుర్తించాలని, పూర్తిగా క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే తాగునీటిని ప్రజలకు అందించాలని, ఎక్కడైనా పంపులు మరమ్మతుకు వచ్చినట్లయితే మరమ్మతులు చేయించాలని, నీరు వచ్చేందుకు అవకాశం ఉన్న బోర్లను మాత్రమే ఫ్లషింగ్ చేయాలని, కొత్త బోర్లు వేయవద్దని, ప్రతి గ్రామానికి సవరించిన సూక్ష్మ ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. వేసవి కారణంగా మొక్కలు ఎండిపోయేందుకు అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పెట్టాలని, అదేవిధంగా మొక్కల చుట్టూ బియ్యపు పొట్టు, మట్టితో కలిపి చెట్ల చుట్టూ వేస్తే తేమగా ఉండడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు.క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాలలో పనులను గుర్తించడమే కాకుండా, కూలీలు చేసే పనులను పెంచాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు.ప్రతి గ్రామానికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.గ్రామాలలో పారిశుధ్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలపై ఫోటోలను అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజాపాలనకు సంబంధించి అన్ని ఎంపిడిఓ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామపంచాయతీలలో ఆస్తిపన్ను వసూలు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మార్చి చివరినాటికి నూటికి నూరు శాతం పన్ను వసూలు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇంకా వివరాలు పంపించాల్సిన గ్రామాలు తక్షణమే పంపించాలని, పట్టణ ప్రాంతాలలో ఈ పథకం కింద వీలైనంత ఎక్కువమంది చేతివృత్తుల దారులు ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగంలో యువత రాణించాలి

నవతెలంగాణ - నాంపల్లి



గ్రామీణ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడారంగంలోకి ప్రవేశించి మంచి ఆట తీరును ప్రదర్శించి భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని మహ్మదాపురం, పెద్దాపురం, జాన్ తండ, దామెర, నేరళ్ళపల్లి గ్రామాలలో యువ క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ క్రీడ సామగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడల ద్వారా యువత పిట్ నెస్ పెంచుకోవచ్చని సూచించారు. కెజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆ పార్టీ నాయకులు జిల్లెల్ల సైదులు, నాంపల్లి నాగరాజు, ఒంటెద్దు సత్తిరెడ్డి, దాసరి తిరుమలయ్య, దాసరి వెంకన్న, వీరమళ్ళ బిక్షం, శంకర్, లింగస్వామి, బొట్టు జగన్, బచ్చన బోయిన పెద్దులు, పూదరి యాదయ్య, యాదగిరి రెడ్డి, బైరపాక ఎల్లయ్య, కల్యాణ్ , రాంబాబు, మల్లేష్ నాంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య , నేరెళ్ల సైదులు, ఎదుళ్ళ పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఉచిత విద్యుత్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం కింద ఉచిత విద్యుత్ అందిస్తామని ట్రాన్స్‌కో ఏడీలు కోడి రెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వినోబా నగర్ గృహ విద్యుత్ వినియోగదారులకు 200 లోపు యూనిట్లు వాడుకున్న వారికి జీరో బిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వారికి జీరో బిల్లు వస్తుందని ఆపై యూనిట్లు వాడుకున్న వారికి బిల్లు వస్తుందన్నారు. ఇంకా అర్హత ఉన్న వినియోగదారులు గృహలక్ష్మి ద్వారా లబ్ది పొందాలనుకుంటే రేషన్ కార్డు ఆధార్ కార్డు సర్వీస్ నెంబర్ వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ మండల కార్యాలయంలో ఇంకా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వర్లు, అమర్ సింగ్, వెంకటరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్, సోమాచారి, మురళీమోహన్, సైదా, సురేందర్ రెడ్డి, కిరణ్, హేమంత్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కోడి రెక్క శౌరి, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కోడెరెక్క ఇంద్ర కుమార్, మహేశ్వరం రవి, నూనె గోపి, రాధా, జానకి, భీమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పోతురాజు చెరువును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణంలోని పోతరాజు చెరువును పునరుద్ధరణ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండి.అక్బర్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు శుక్రవారం పోతరాజు చెరువును సందర్శించి మాట్లాడారు. మున్సిపాలిటీలో గల వ్యర్థాలను చెరువులో వేయడం వల్ల కుళ్ళిపోయి కాలుష్యంగా మారి విషవాయువులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. నీటిని తాగిన మూగజీవాలు మృతిచెందుతున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని మండల రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ సమస్య పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇకనైనా అధికారులు పోతురాజు చెరువుని మినీ ట్యాంకు బాండ్ లాగా మార్చాలని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బోలుగూరు లింగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, గుండాల సత్తయ్య ఉన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామగ్రి క్లబ్ జిల్లా కమిటీ చైర్మెన్ దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సేవా కార్యక్రమాలు విద్యార్థులకు అవసరమయ్యే విధంగా అందజేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ ఎర్ర శంభు లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి పరాకాంతం నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

IN THE COURT OF HON'BLE III ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.P.No. 1820 of 2022

Between:
B. Bojya ..Petitioners
AND
K. Hanthiram and others ..Respondents

To,
1) K. Hanthiram, S/o: K. Somla, R/o: H.No. 11-27/2, Gangamula Thanda, Narayanapur, Yadadri, Nalgonda District-508253
2) K. Sujatha, W/o: K. Hanthiram, R/o: H.No. 11-27/2, Gangamula Thanda, Narayanapur, Yadadri, Nalgonda District-508253
...Respondent No.1 & 3

Take notice that the above petitioner had filed the case against you for grant of compensation for the injuries sustained by her in motor accident and the case is posted to 16/04/2024 at 10- 30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
M.RAJESH KHANNA
Advocate
Off: Flat No.226, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-500036.
Cell:9848260446



- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

నియోజకవర్గంలోని గ్రామాల్లో వేసవిలో తాగునటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం చందంపేట మండలం పొగిళ్ల ,రేకుల వలయం, పాత కంబాలపల్లి ,రేకుల గడ్డ, చిత్రియాల, పెద్ద మూల ,గాగిల్లాపూర్, గన్నేరులపల్లి, మానవ తండా గ్రామాల్లో రూ .2 కోట్లా 11 లక్షల తో నిర్మించనున్న సీసీ రోడ్లు, అంగన్వాడి భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేకుల వలయంలో చెంచుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .వేసవిలో మంచినీటి సమస్య, పోడు భూముల సమస్యలు గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి ,సంక్షేమం ప్రజల చెంతకు చేరేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రియాల పీఏసీఎస్ చైర్మెన్ జాల నర్సింహా రెడ్డి, ఎంపీపీ పార్వతి చందునాయక్, జెడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటయ్య గౌడ్, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్ ఖాన్, శ్రీశైలం యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, లచ్చిరాం నాయక్, ఎంపీటీసీ కోటి లక్ష్మనాయక్, మంజుల మోతిలాల్, రజిత రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు లింగాల వెంకటయ్య, లోకేష్ నాయక్, మద్దిమడుగు రవి, బిక్య నాయక్, రాము నాయక్, రమేష్ నాయక్, రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎలిజర్ల వెంకులు, సుభాష్ నాయక్, రామావత్ సాయి, కేతావత్ లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో...

ఉపాధి హామీ పనులు కల్పించాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు



నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆ సంఘం సభ్యత్వ క్యాంపెయిన్ సందర్భంగా సర్వే నిర్వహించి కూలీలతో కలిసి మాట్లాడారు. పట్టణంలో ఉన్న కూలీలకు ఉపాధి పనులు లేక ఇతర గ్రామాలకు నిమ్మ, బత్తాయి తోటలలో పనిచేయుటకు వలసలు వెళ్తున్నారన్నారు. ఆ సందర్భంగా ఆటోలల్లో ప్రమాదాలు జరగడం మూలంగా కూలీల కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పట్టణ కేంద్రాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారని దీనిని వెంటనే నెరవేర్చాలన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించాలని, రూ.600 దినసరి కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య నాయకులు సాకుంట్ల నరసింహ, మర్రి బక్కయ్య, సత్తమ్మ, లక్ష్మమ్మ శంకరమ్మ సరోజ, విజయ, నాగలక్ష్మి, దుర్గమ్మ, లలిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | మార్చి 02. 2024 | www.navatelangana.com

ఇరిగేషన్ శాఖ ఏజీపీగా లచ్చిమల్ల సందీప్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది లచ్చిమల్ల సందీప్‌ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో ఏజీపీగా నియామకం చేసింది. ఆయనకు ఇరిగేషన్ శాఖలో ఏజీపీగా అవకాశం కల్పించినందుకు లచ్చిమల్ల సందీప్ ,అతని తండ్రి నాగేశ్వరరావు తల్లి విజయకుమారి కలిసి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సీఐటీయూలో చేరిన అంగన్‌వాడీలు

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల కేంద్రంలోని అంగన్వాడి వర్కర్స్ ఆయాలు శుక్రవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ గత పాలకులు అలోచించిన ఆర్థిక విధానాల మూలాన ఐసిడిసి మొత్తం నిర్వీర్యమైందన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్లను, ఆయాలని గత పాలకులు సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యాన్ని గురి చేశారన్నారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం ప్రతి టీచర్ కి ఇంటి బిల్లులు వెంటనే చెల్లించాలని ,రాజకీయ ఒత్తిడీలు నిలిపివేయాలన్నారు. సీఐటీయూలో చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిత శ్రీలక్ష్మి, పుష్ప ,గురవమ్మ, అశ్విని ,వెంకటమ్మ ,భవాని, నాగమణి ,రాణి ,సుశీల ,తదితరులు పాల్గొన్నారు.

మతాలను రెచ్చగొడుతున్న బీజేపీని ఇంటికి పంపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు



దేశంలో మతాలను రెచ్చగొడుతున్న బీజేపీని వీలైనంత త్వరగా ఇంటికి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ జాతరలో భాగంగా కోలాట ప్రదర్శనను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న సంపాదనంతా కొద్ది మంది చేతుల్లోకి వెళ్తుందని దానికి కారణం బీజేపీ ప్రభుత్వమేనన్నారు. పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరగగొడుతుందన్నారు. మరో రెండు నెలల్లో పార్లమెంటు ఎన్నికలు వస్తుందున ప్రజలు సుదీర్ఘంగా ఆలోచించి మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో మతం పేరుతో దేవాలయాలను కట్టిస్తూ మతాలను రెచ్చగొడుతూ మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాయమాటలతో ప్రజలను మోసం చేసిందన్నారు. నరేంద్ర మోడీ చేసిన పాపాలను కడిగేసుకోవడానికి మతం పేరుతో రాముని పూజించాలని కొత్త నాటకానికి తెరలేపారన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలలో భాగంగా నాలుగు పథకాలను అమలు చేశారు కానీ ముఖ్యమైన పథకం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ముందస్తుగా చేయాలని సూచించారు. రైతులు పాత రుణాలు తీరక, కొత్త రుణాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాభావంతో యాసంగి పంటలకు గాను బోర్లబావుల ద్వారా వరి సేద్యం చేసిన రైతుల పంట పొలాలు 60 శాతం నిట్ట నిలువున ఎండిపోవడంతో రైతులు తీవ్రమైన సంక్షోభానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేసి చెరువులను నింపాలని ఎండుతున్న పంటలను కాపాడాలని సూచించారు. నాగార్జునసాగర్ లో నీళ్ల లేవు అని అంటున్నారు కానీ ఆంధ్రకు కుడి కాలువ ద్వారా మూడు టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నారు విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎడమ కాలువకు వారం పది రోజులు నీళ్ల విడుదల చేయాలని కోరారు. బేతవోలు గ్రామంలో ఉన్న ప్రజలందరూ జాతరను ఎంతో భక్తి శ్రద్ధలతో స్నేహపూర్వకమైన వాతావరణంలో ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జె.నర్సింహరావు,పల్లా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు ,మండల కార్యదర్శి నాగాడి చిన్న రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బత్తిని అలివేలు వెంకటయ్య ,గ్రామ కార్యదర్శి లింగయ్య, నాయకులు పిల్లి వీరమల్లు ,మెట్ట గనుపుల ముత్యాలు, దేవర వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, శీలం శీను, పోస బోయిన ,హుస్సేన్, గట్టు లింగయ్య, కృష్ణ,పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన

- ఎస్సారెస్పీ అయకట్టు రైతులను ఆదుకోవాలి
- పురుగుల మందు డబ్బాతో వచ్చిన రైతు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన బాట పట్టారు. సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూర్ (ఎస్), పెన్‌పహాడ్, చివ్వేంల మండలాల పరిధిలోని ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎస్సారెస్పీ పరిధిలోని 69, 70, 71 డీబీఎం కాల్వలల్లో సామర్థ్యానికి సరిపడా నీళ్ళు రాకపోవడంతో చివరి ఆయకట్టుకి నీళ్ళు అందక పంటలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారీగా పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్నామని పంటలు చేతికొచ్చే వేళసరిపడా నీళ్ళు అందక ఎండిపోతున్నాయని, పంటలు కాపాడుకోవాలంటే మరో 15 రోజులు పాటు నీళ్ళు అందించాలని కోరారు. ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలని కలెక్టరేట్ ముందు నిరసన తెలిపిన రైతుల్లో ఒకరైన నూతనకల్ కేంద్రాకి మండలానికి చెందిన మల్లారెడ్డి పురుగుల మందు డబ్బాతో వచ్చి నిరసన సమయంలో త్రాగేందుకు ప్రయత్నించారు.అక్కడే ఉన్న డ్యూటీ పోలీసులు ఈ విషయాన్ని గమనించి పురుగుల మందు డబ్బాను తీసుకున్నారు.అయితే ఇందులో పురుగుల మందు లేదని కేవలం ఖాళీ డబ్బాలో నీరు పోసి పురుగుల మందుగా చిత్రీకరించి బెదిరింపులకు పాల్పడ్డారని ఇంటలీజెన్స్ పోలీసులు తెలిపారు.ఈ విషయంపై సంబంధిత చివ్వెంల పోలీస్ అధికారులను అడిగేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. అనంతరం కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు

నవతెలంగాణ-నూతనకల్



రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు బొజ్జ శీను అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 17 రోజులుగా ఢిల్లీ పరిసర ప్రాంతంలో రైతాంగం తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని చేస్తున్న ఆందోళనలను కేంద్ర, హర్యాన రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కాల్పులు, టీ యర్ గ్యాస్ ద్వారా దాడులు చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని , పంటకు మద్దతు ధర ప్రకటించాలని ,పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, గాజుల జానయ్య, సామ సురేందర్ రెడ్డి,తొట్ల లింగయ్య గజ్జల శ్రీనివాస్ రెడ్డి బొజ్జ రామస్వామి పాల్గొన్నారు.

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఉద్యోగులకు కనీస వేతనమివ్వాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణం లోని పబ్లిక్ క్లబ్ లో ఉద్యోగులూ ఏండ్ల తరబడి పని చేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు చేయక పోవడం అన్యాయమనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ క్లబ్ ఉద్యోగులు సీఐటీయూ అనుబంధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయంలో వారికి సర్టిఫికేట్ ను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు తో కలసి ఆయన అందజేశారు.ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పబ్లిక్ క్లబ్ ఉద్యోగులకు రెండు సంవత్సరాలకు ఒక సారి వేతన సవరణ చేయాల్సి ఉందనీ కానీ పబ్లిక్ క్లబ్ కమిటి యాజమాన్యం కార్మికుల వేతనాలు పెంచాలనే ఆలోచన చేయక పోవడం అన్యాయం అన్నారు. క్లబ్ లో స్వీపర్ దగ్గర నుండి అటెండర్, వాచ్ మన్, స్కా, ఎలక్ట్రీషియన్, దోబి, తోటమాలి వరకు ఏండ్ల తరబడి వారికి 15 వేల లోపు వేతనాలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఇంటి అద్దె, పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలు చూస్తే ఇచ్చే జీతాలు ఏ మూలకు కూడా సరిపోవని అయన అవేదన వ్యక్తం చేశారు.ఉదయం నుండీ రాత్రీ వరకు కాల పరిమితి లేకుండా పని చేస్తున్నారని,అలాంటప్పుడు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి కదా అని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైన పబ్లిక్ క్లబ్ యాజమాన్యం ఆలోచించి మార్చి నెలలో నూతన వేతన సవరణ ఒప్పందం చేయాలనీ నెమ్మాది కోరారు.క్లబ్ లో పని చెసే ఉద్యోగునికి కేటగిరీ వైజ్ గా నెలకు 21 వేలు వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని పేర్కొన్నారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు, పండగ అలవెన్సులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ ఆయన కోరారు.ఈ సమావేశం లో యూనియన్ నాయకులు ముత్తయ్య, రవి, ప్రసాద్, నర్సయ్య సైదులు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

విధిగా పోలియో చుక్కలు వేయించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈ నెల 3న పోలియో చుక్కల కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపుపిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చింతమల్ల నిర్మల్ కుమార్ కోరారు. శుక్రవారంమండల కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో 4 రూట్లలో,36 పోలియో చుక్కల కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల సంఖ్య 4374 గా గుర్తించి,పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సంచార జాతులు,ఇటుక బట్టీలు,ఇతర ప్రదేశాలలో ఉండే పిల్లలకు మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 4,5 తేదీల్లో కూడా ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సముద్రాల సూరి, రవికుమార్,డీపీఎంఓ సురేష్,పి హెచ్ ఎన్ సైదమ్మ,హెచ్ వి జానకమ్మ, నవీన్, వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, యాదగిరి, నరసింహ చారి, ఏఎన్ఎంలు రజిత, భారతి, నాగలక్ష్మి, స్వాతి, జయమ్మ స్వర్ణలత, కమల, మౌనిక, ఉమ, శైలజ, నాగమణి, స్వరూప, స్వప్న, రూప వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హౌస్ పెయింటర్స్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్

హౌస్ పెయింటింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య అన్నారు. శుక్రవారం నియోజకవర్గ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన ఎన్నికలు పారా సీతయ్య నివాసంలో జరిగాయి. అధ్యక్షులుగా మేకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కమల్లా రవికిరణ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పారా సీతయ్య మాట్లాడుతూ పెయింటర్స్ చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఒక ఇంటిని రంగులతో ఏ విధంగా తీర్చిదిద్దుతారో అదేవిధంగా తమ కుటుంబాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమాలు అర్హులకు అందే విధంగా తప్పకుండా సహకరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అమరబోయిన కనకారావు, మాదాసు వెంకటేష్, కోశాధికారి అమరబోయిన హనుమంతరావు, ఉపతల నాగరాజు ,సహాయ కార్యదర్శి ఆవుల రవి, ఆలేటి చక్రవర్తి ,ఐఎన్‌టిసి పట్టణ అధ్యక్షులు భీమ్ శెట్టి వెంకటేశ్వర్లు, సైదా నాయక్ ,వెంకట్రావు, యాకూబ్, దాసు, ఐఎన్‌టియుసి నియోజకవర్గం అధ్యక్షులు కాసర శ్రీనివాస్, పీర్ సాహెబ్, చింతల మధు, కాళిదాస్ స్వామి, కే ప్రభు, సంకినేని అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో టి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో పనిచేస్తున్న ఆర్టీసీ స్వీపర్స్ కు రెండు సంవత్సరాల పిఎఫ్ నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారికి విన్నవించిన సమస్య పరిష్కారం కాకపోవడంతో గత రెండు రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నామని వారన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్మాన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గత రెండు రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా కార్మికుల సమస్యల పరిష్కార కోసం సమ్మెలో కోదాడ డిపో సిఐ , ఎస్ ఎం జోక్యం చేసుకొని మీ సమస్యలు పరిష్కరిస్తామని, పెండింగ్లో ఉన్న వేతనాలు పిఎఫ్ అందే విధంగా కృషి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం సమ్మెను విరమించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సరోజన ,మరియమ్మ, కే సుగుణమ్మ ఎస్ నాగమ్మ, సైదమ్మ, చైతన్య ,చిన్నమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులివ్వాలి

నవతెలుగాణ-మఠంపల్లి

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,గిరిజన సంఘం నాయకులు భూక్య పాండూ నాయక్ కోరారు. శుక్రవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సందర్భంగా గ్రామాల్లో రేషన్ కార్డులు లేని వారి దగ్గర దరఖాస్తులు తీసుకుందన్నారు. నేటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు రావాలంటే తెల్లరేషన్ కార్డ్ తప్పకుండా ఉంటేనే అర్హులని చెబుతున్నారని అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలుగాణ-నాగారం

గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ అన్నారు శుక్రవారం ంండల పరిధిలోని పసునూరు గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ సొంత నిధుల నుండి విడుదలైన 30 లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ ,ఎంపిటిసి ఏగురి మంజుల , మండల ప్రధాన కార్యదర్శి మామిడి సోమయ్య ,గ్రామ అధ్యక్షులు చిత్తలూరి వెంకటయ్య గౌడ్, మండల నాయకులు కమటం శ్రీనివాస్, వగిలిశెట్టి రామరత్నం, పొదిల వెంకన్న మామిడి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్

నవతెలంగాణ-నూతనకల్

దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్ అన్నారు.శుక్రవారం మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో పోస్ట్ ఆఫీసుల యందు ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ లను ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా పరిధిలో గల ప్రతి గ్రామ పోస్ట్ ఆఫీసుల యందు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్ బిజీలి యోజన పథకం రిజిస్ట్రేషన్లను ప్రారంభించారనీ,దేశ వ్యాప్తంగా ఇండ్లకు సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకానికి పోస్ట్ ఆఫీస్ అధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు1.80 లక్షలు కాగా ఇందులో రూ 78 వేలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలు అందిస్తే వారు ఆన్ లైన్లో నమోదు చేస్తారని వివరించారు.ఆన్ లైన్లో నమోదు అయ్యాక సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని , మరిన్ని వివరాలకు మీ గ్రామ పోస్ట్ ఆఫీసు నందు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

- బిషప్ దుర్గం ప్రభాకార్


నవతెలంగాణ-సూర్యాపేట



వినియో గదారులకు నాణ్యమైన పరికరాలు అందించి వారి మన్ననలు పొందాలని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం స్థానిక క్రొత్త మార్కెట్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన జె. యస్. బ్రదర్స్ ఆటో మొబైల్ , ఎలక్ట్రిషన్ బ్యాటరి వర్క్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్ ప్రార్ధన చేయగా,పాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు, డబ్ల్యూ. యం. ఇ. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ డైరెక్టర్ రెవ. డా. పి. జాన్ మార్కు షాపు నిర్వహకులు పేరాపాక సైదులు ను ఆశీర్వదించారు. గౌరవ సలహా దారులు రెవ.హాజర్య నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు వారికీ వారి కుటుంబానికి ప్రత్యేక హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గార్లపాటి సుధీర్ రెడ్డి, అశోక్, పట్టణ కన్వీనర్ వి.పిలిఫ్,చివ్వేంల మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్,రెవ. డా. పంది మార్క్, కొమ్ము హెూసన్నా,రెవ. పేరెల్లి కోర్నెలి పాల్ , పాస్టర్ దాసరి జానయ్య, వల్లపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నుండి నుంచి కమలానగర్ వరకు రోడ్డు అధ్వానంగా తయారైందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని మాజీ సర్పంచ్ ,క్రాంతినికేతన్ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 గ్రామాల ప్రజలు వెళ్లే దారి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నప్పటికీ మున్సిపల్ అభివృద్ధి నిధుల నుండి రోడ్డు పునరుద్ధరిస్తారని ఆశగా ఎదురుచూసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో శాంతినగర్ నుండి కమలానగర్ వరకు రోడ్డు దుస్థితి అధ్వానంగా తయారందన్నారు. వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి బడ్జెట్ కేటాయింపులు జరిగితే కాంట్రాక్ట్ తో పనులు చేయించాలని లేదంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు ని పునరుద్ధరించాలని కోరారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, అద్వర్యం లో నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్ బ్యాంకింగ్ సర్వీసెస్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయనున్న ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం గడువు ఈ నెల 6 వరకు ఉన్నదని స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ సిహెచ్ రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు www.tsstudycircle.co.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంట్రన్స్ పరీక్ష ఈ నెల 10 ఆదివారం ఉ" 11:00 గంట' ల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారని తెలిపారు. హాల్ టికెట్లు 7 తేదిన డౌన్ లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు చెందిన నలబై ఏళ్ళ లోపు వయసు కలిగి డిగ్రీ ఉత్తీర్ణులై, సంవత్సరానికి రూ. మూడు లక్షలు లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 18 నుండి ఆగష్టు 17 వరకు భోజన వసతి కల్పించి శిక్షణ ఇస్తారు అని తెలిపారు. ఇతర సమాచారం కోసం హనరరీ డైరెక్టర్ సి హెచ్ రాములు ఫోన్ నెంబర్ 9989129935 సంప్రదించాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రకృతి వ్యవసాయం ద్వారానే భూసారం పెరుగుతుందని తద్వారా అధిక పంటలు పండుతాయని కృషి విజ్ఞాన కేంద్రం గరిడేపల్లి శాస్త్రవేత్త నరేష్ అన్నారు.శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో హాజరై మాట్లాడారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎక్కువ మోతాదులోఎరువులు క్రిమిసంహారక మందులు వాడితే భూసారం దెబ్బ తినడమే కాక ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గుతుంది అన్నారు.సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల నేల ఆరోగ్యం పెరగడంతో పాటు పంటకు అధిక ధర కూడా లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని స్రవంతి, సైంటిస్టులు కిరణ్,ఆదర్శ్,ఏ ఈ ఓ సాయి శ్రీజన రైతులు పాల్గొన్నారు.

సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో సమాచార హక్కు బోర్డులు సత్వరమే అన్ని శాఖల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని తహసీల్దార్,ఎంపీడీఓ , మున్సిపల్ అలాగే జిల్లా కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం- 2005 శాశ్వత బోర్డులను మూడు రోజుల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారుల కు సూచించారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్



ఈనెల 3వ తారీకున (ఆదివారం) నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ ఆశ్రిత రెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ .పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి వారిని పోలియో బారి నుండి కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ,మాణిక్యమ్మ, జ్యోతి, ఆనంద గౌడ్,సరిత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ లో ఎంప్లాయ్ మెంట్ కార్డుల జారీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల నిరుద్యోగ యువతి యువకులకు ప్రతినెల మొదటి వారం బుధ,గురు,శుక్ర, వారాలలో హుజూర్‌నగర్ ఆర్డిఓ ఆఫీస్ యందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన వారికి స్పెషల్ డ్రైవ్‌లో కొత్త ఎంప్లాయిమెంట్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంప్లాయిమెంట్ కార్డుల కోసం కావాల్సిన విద్యా అర్హత ఒరిజినల్ సర్టిఫికెట్స్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, ఫోటో తీసుకొని ఆర్డిఓ ఆఫీస్ లో హాజరు కాగలరని తెలిపారు. వెబ్సైట్ www.employment.telangana.gov.in లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు .ఇతర వివరాల కొరకు 9030206741 నంబర్ కు సంప్రదించగలరని తెలిపారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మునగాల

గతనెల28 న మోతె సమీపంలో జరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృ తుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రే సియా చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంటేశ్వరరా వు,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంక టరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లా డారు.నిత్యం కూలీ చేసుకుని బ్రతికే పే దలు రోడ్డు ప్రమాదం లో మరణించటం బాధకరమన్నారు. ప్రమాదంలో గాయ పడ్డ వారికి కూడా వెంటనే ఎక్స్ గ్రేసి యా చెల్లించాల్లించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ సమావేశంలోఆ పార్టీ జిల్లా కమిటీ సభ్య లు మిట్టగ ణుపుల ముత్యాలు, జె నర సింహారావు, మండల కార్యదర్శి వర్గ స భ్యులు షేక్ సైదా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గ డ్డం వినోద్, రైతు సంఘం మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు దేవ రం శ్రీనివాస రెడ్డి, పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధి కోసం పనిచేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

నిరంతరం సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఎస్ పద్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మూడు సహకార సంఘాలైన బేతవోల్, చిలుకూరు ,పాలన్నారం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘంలో రైతులకు వ్యవసాయ సీజన్ పూర్తి కావడంతో అవసరమైన మేరకే ఎరువులను దిగుమతి చేసుకోవాలని సూచించారు. యూరియా దుక్కిమందు లెక్కలను సరి చూశారు .అటెండెన్స్ రిజిష్టర్‌లో ఉన్న సిబ్బంది పేర్లను అడిగి తెలుసుకున్నారు ఎల్టీ లోన్లను ఎంత మేరకు ఇస్తున్నారు ఇచ్చిన లోన్లు రికవరీ అవుతున్నాయా లేదా అని పరిశీలన చేశారు .లోన్లు ఎప్పటికప్పుడు రికవరీ చేసి మల్ల కొత్త రుణాలు ఇస్తూ సహకార సంఘాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ భాష్యం సైదులు, సీఈఓ పాషా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన అడిషనల్ డీఆర్డీఓ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని అనాజిపురం, నందనం గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులను యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డీఆర్డీఓ సురేష్ భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఆయా గ్రామాలలో నర్సరీ పనులను పరిశీలించారు. వేసవికాలంలో మొక్కలకు నీరు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న పనులు వారికి ఎంత కూలి వస్తుందని, హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని బస్వాపురం గ్రామంలో శుక్రవారం భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ రూ.10 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, భువనగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ రాసాల నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మోత్కుపల్లి యాదగిరి, బిపి ఎం సత్యనారాయణ, గాండ్ల నరసింహ, మచ్చ మధు, మచ్చ శ్రీశైలం, రాంపల్లి నరేష్, ఉత్త నరేష్, నరాల బాలయ్య బొజ్జ వెంకటేశం, మచ్చ బాలయ్య లు పాల్గొన్నారు.

ఘనంగా పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

- ముఖ్య అతిథులుగా హాజరైన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్







భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటుగా ఆయన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు గిరిప్రదక్షిణ, 7 గంటలకు సుదర్శన లక్ష్మీనరసింహ హోమం, 11 గంటలకు స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఆలయ చైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాత శాసనమండలి చైర్మెన్ సుఖేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దాతలు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, నరసింహ స్వామి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పబ్బతి రాములు, వార్డు సభ్యులు కొండాపురం లక్ష్మి సుధాకర్, సురూపంగా శ్యామల వెంకటేష్, విజయ్ కుమార్ గౌడ్, పూర్ణగిరి ఆలయ కమిటీ సభ్యులు జిట్టా చంద్రారెడ్డి, పబ్బతి జంగయ్య వంశరాజ్, కంబాలపల్లి మంగమ్మ అంజనేయులు, సురూపంగా సత్తెమ్మ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, బబ్బురి రమేష్ గౌడ్, ఎల్లంల బాల మల్లేష్ యాదవ్, తెల్జురి మల్లేష్ యాదవ్, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

సంజీవరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దోనూరు సంజీవరెడ్డి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందగా.. ఆయన మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. ఆయన అకాల మృతి పట్ల మండల కమిటీ సంతాపం ప్రకటించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సంజీవరెడ్డి పార్టీ నిబంధనలకు కట్టుబడి తోటి కార్యకర్తలకు ఆదర్శంగా జీవించారన్నారు. ఎల్బీనగర్ శాఖ కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పనిచేస్తూ ఎల్బీనగర్ పార్టీ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ అందరినీ కల కలుపుకొని పోయే మౌనవతారమైన వ్యక్తిత్వం ఉన్న సంజీవరెడ్డి ఆకాలంగా మృతి చందడం పార్టీకి తీరని నష్టమన్నారు. సంతాపం ప్రక్కించన వారిలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి, మండల కమిటీ కార్యదర్శి దోడ యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ, చింతకాయల నరసింహ,పలువర నాయకులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఎస్‌టీఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని నమిలే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌టీఎన్జీవో ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలను రిజర్వ్ బ్యాంకు గుర్తించిన సంస్థల ద్వారానే ఫిక్స్ డిపాజిట్లు పొదుపులు చేయాలని, అధిక వడ్డీలకు ఆశపడి అపరిచిత వ్యక్తులు పంపిన ఆన్లైన్ లింకులపై క్లిక్ చేయకూడదని వారు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి ఎన్ జి ఓ కౌన్సిలర్ కరుణాకర్, ఉపాధ్యాయులు భారతి, ప్రసున్న కుమారి, బుగ్గ రెడ్డి, అస్సనోదిన్, మల్లేష, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పీహెచ్‌సీ డాక్టర్ నవీన్ కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండలంలో మార్చి 3వ తేదీ నుండి ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో శుక్రవారం పల్స్ పోలియో విజయవంతం కోరుతూ సమావేశం నిర్వహించారు. ఇందుకు గానూ ఆలేరు పట్టణం మరియు మండలంలోని పలు గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. 3,117 మంది చిన్నారులను పల్స్ పోలియో ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. మూడో తేదీన బూతులెవల్లో 4, 5వ తేదీలలో ఇళ్లలోకి వెళ్లి పోలియో చుక్కలు వేస్తామన్నారు. టోటల్ బూతులు 22 ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జుకంటి కిష్టయ్య, పాపయ్య, పెద్ద లక్ష్మి, సత్యవతి, రత్నమాల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

4న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బండారు నరసింహ పిలుపు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పెద్ద చెరువులోకి బస్వాపురం ప్రాజెక్టు నుండి పిల్లాయిపల్లి కాలువ ద్వారా గోదావరి జలాలను అందించాలని, తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్టు ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 4న సోమవారం ఉదయం 11:00 గంటలకు చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బండారు నరసింహ శుక్రవారం తెలిపారు. అలాగే మున్సిపల్ కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అంగడి, గాంధీ పార్క్ స్థలాలను సర్వే నిర్వహించి హద్దులు నాటి భూములను కాపాడాలని నిరసన తెలపనున్నట్లు తెలిపారు. ఇండోర్ స్టేడియం పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో ఆఫీసు ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పేద ప్రజల తరఫున పోరాటం చేసే సీపీఐ(ఎం)ని బలపరిచి మద్దతు ఇవ్వాలని కోరారు.

విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



పదో తరగతిలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని జనసేన పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం స్నాక్స్, పండ్లు అందజేయనున్నట్టు తెలిపారు. శుక్రవారం పాఠశాలలోని విద్యార్థులకు ఆయన పండ్లు, స్నాక్స్ పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల పదో తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి పదివేల రూపాయల చొప్పున బహుమతి అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్నె రజిత, పెద్దగోని లింగస్వామిగౌడ్, బాతరాజు అంజి, బత్తిని గణేశ్, నన్నూరి శివారెడ్డి, చెరుకు లింగస్వామి, సార శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ డైరీ 2024ను పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వి కృష్ణ, నూతన జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ సదానందంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ ఐలయ్య, నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు పెండెం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి భూష బోయిన నరసింహ యాదవ్, కోశాధికారి రాంపాక నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీశైలం, సహాయ కార్యదర్శి బి మల్లేష్, ఆస్మా దామోదర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చల్లూరులో తిరుగువారం పండుగ

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని చల్లూరు గ్రామ పరిధిలోని యాదాద్రి మేడారం జాతర సందర్భంగా తిరుగువారం పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు మాజీ సర్పంచి వంచ వీరారెడ్డితో పాటు ఇతర నిర్వాహక సభ్యులు చల్లూరు గ్రామస్తులు, పరిసర గ్రామాల భక్తులు ఆలయ పూజారులు పాల్గొన్నారు. గద్దెలను శుద్ధి చేశారు. తెలిసి తెలియక చేసిన తప్పులను మన్నించాలని కోరుతూ బోనాలు సమర్పించారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

మండల పరిధిలోని మాసాయిపేటలో శుక్రవారం మాజీ వార్డ్ మెంబర్ కళ్లెం విజయ జహంగీర్ ఆధ్వర్యంలో దొంతి వెంకటేష్ కుమారుని వివాహ వేడుకలో, సంజీవ కుమారుని వివాహ వేడుకల్లో, వాకిటి రమేష్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ యాకూబ్, సుంచు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అమలుకాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గడచిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య విమర్శించారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చిన టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీతో కాలం చూస్తే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్తారన్నారు. ప్రజల కొరకు పని చేసేది కేవలం బి ఆర్ ఎస్ పార్టీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

372 మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-భువనగిరి

ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలో (ఇంగ్లీష్) మొత్తం 6,382 విద్యార్థులకు గాను 6,010 మంది విద్యార్థులు శుక్రవారం హాజరు అయ్యారని జిల్లా నోడల్ అధికారి సి.రమణి తెలిపారు. 372 మంది విద్యార్థులు అబ్సెంట్ అయినారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయని ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని పెద్ద కందుకూరులో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ హరీష్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొని గ్రామంలోని వృద్ధులకు రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు మాజీ సర్పంచ్ భీమగాని మాధవి రాములు కుమార్తె తేజస్విని పేరు మీద నిర్మించిన వైద్యశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా యాదగిరిగుట్ట మండల ఎంపీపీ చీర శ్రీశైలం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ మెంబర్ కాలే స్వామి, దుంబాల వెంకట్ రెడ్డి ,రాజు, నమిలే నాగేష్, కారోబార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఇలాంటి వైద్యసేవలు ప్రతి శుక్రవారం గ్రామంలో నిర్వహించబడతాయని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన మున్నూరు హేమంత్‌కుమార్ బైక్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన హేమంత్‌కుమార్ ఆర్థిక పరిస్థితి బాగోలేనందున శుక్రవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన రూ. 60వేలను హేమంత్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, తడకమల్ల శ్రీనివాస్, నీల సత్యనారాయణ, నాంపల్లి రమేశ్, శోభన్‌బాబు, ప్రశాంత్, భాస్కర్, ఓంనారాయణ పాల్గొన్నారు.

ఆలయ అబివృద్ధి నా బాధ్యత

- గుట్టలో భక్తులకు ఇబ్బంది లేకుండా చూడటమే లక్ష్యం: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ యాదగిరి గుట్ట



యాదగిరి గుట్ట శ్రీలక్ష్మి నరసింహ్మా స్వామి ఆలయ అబివృద్ధి తన సొంత బాధ్యత అని, భక్తులకు ఇబ్బంది లేకుండా చూడటమే తన లక్ష్యంగా పని చేస్తానని ఆలేర్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఆయన యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక స్వాగతం పలికి ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం కొండపైన తూర్పు రాజగోపురం ఎదురుగా ఉన్న క్యూ లైన్ల సమీపంలో స్వామి వారికి మొక్కు చెల్లించుకొని కొబ్బరి కాయలు కొట్టే స్థలాన్ని ఆయన ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో కొబ్బరి కాయలు కొట్టేందుకు స్థలం ఏర్పాటు చేసి ప్రారంభించటం సంతోశంగా ఉందన్నారు. భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ నిర్మాణంతో పాటు తాత్కాలిక హాల్ ఏర్పాటు చేశామన్నారు. యాదాద్రి, భద్రాద్రి అని ఆంధ్ర పేర్లు పెట్టడం సరికాదని త్వరలో యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చబోతున్నామన్నారు.మరో 15,నెల రోజులలో రివ్యూ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. యాదాద్రి ఆలయ అర్చకుల కోసం రెస్ట్ రూమ్,వాష్ రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం ఈ ఓ రామక్రిష్ణరావు, ఎంపిపి శ్రీ శైలం, మున్సిపల్ చైర్మేన్ ఏరుకల సుదా హేమేందర్ గౌడ్.నాయకులు దుంబాల వెంకట్ రెడ్డి,గుండ్లపల్లి భరత్, ముఖ్యర్ల మల్లేష్, గడ్డమిది మాదవులు,బందారపు బిక్షపతి, గుండు నర్సింహ్మా గుండ్లపల్లి నర్సింహ్మా ,పన్నుకు భరత్, భడిద బాస్కర్, గుడ్ల నరేష్, బోజ్జ సాంబేష్, గుండు జ్యోతి, గుండ్లపల్లి ముత్యాలు, బిట్టు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ బృందానికి ఘన స్వాగతం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన 'చలో మేడిగడ్డ' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బస్సుయాత్ర బృందానికి ఆలేరు పట్టణంలో శుక్రవారం ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్యకర్తలు మంగళ హారతులు పట్టి జేజేలు పలికారు. కేటీఆర్‌కు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానిస్తూ స్వాగతం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, యాదగిరిగుట్ట జడ్పిటిసిటి అనురాధ, బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం, గంగుల శ్రీనివాస్, పో రెడ్డి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు బెతి రాములు,ఆర్ నరసింహులు, దాసి నాగలక్ష్మి సంతోష్, మోర్తాల సునీతా రమణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి, నీల పెళ్లి కవిత, బీజాని సంతోష్, వెంకటేష్, సంపత్, సిసా నరసింహులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మేడిగడ్డ యాత్ర పేరుతో కేటీఆర్ కొత్త డ్రామా

- డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే మేడిగడ్డ యాత్ర పేరుతో కేటీఆర్ కొత్త డ్రామా మొదలుపెట్టారని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు నెలల క్రితం ప్రభుత్వంలో ఉన్నప్పుడు మేడిగడ్డ కుంగిందని పత్రికలు మీడియా సంస్థలు కోడైకోస్తుంటే ప్రతిపక్షాలను అదరగొట్టడానికి, తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి మేడిగడ్డ కుంగితే దానిని ఎక్స్‌టెన్షన్ జాయింట్ అని వర్ణించాడన్నారు. స్లాబ్‌కు స్లాబ్ మధ్య ఉండే జాయింట్‌ను కప్పిపుచ్చుకునేందుకు, ఇప్పుడేమో రైతులకు అన్యాయం జరుగుతున్నది, రైతులకు పంటకు నీళ్ల ఇవ్వండి అని చిలుక పలుకులు పలుకుతున్నాడన్నారు. కేటీఆర్ మాటలు నమ్మే పరిస్థితి తెలంగాణ రైతులు తెలంగాణ సమాజం లేరని గమనించండి.ఎక్స్పెన్సివ్ జాయింట్ అంటే కుంగిపోవడమా మాకు సరిగా ఇంగ్లీషు రాదు మీ భాషలో కుంగిపోవడమేనా ఎక్ప్రెషన్ జాయింట్ అంటారా దీనికి కేటీ రామారావు గారు సమాధానం చెప్పాలి అని పిల్లలమర్రి శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. కేటీఆర్ ఎన్ని డ్రామాలాడినా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు,ఇప్పటికైనా మీ దుకాణం బంద్ చేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను అని చెప్పారు.రాబోయే రోజుల్లో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్నీ ఇంక్వైరీలు జరుగుతాయని భయంతో ఇలాంటి డ్రామాలు మొదలు పెట్టినారు అని చెప్పారు.మీరు ఎన్ని డ్రామాలాడిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి గట్టి దళపతి ఉన్నాడు.అతని ఎదుర్కొనే ధైర్యం లేక మీరు చేసే యాత్రలు గోదారిలో కొట్టుకపోవడం ఖాయం అని డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత అన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 29వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచి ప్రస్తుతం భువనగిరి మున్సిపాలిటీ చైర్మెన్‌గా ఎన్నికైన పోతంశెట్టి వెంకటేష్‌కు మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ 29వ వార్డు నుండి కౌన్సిలర్‌గా గెలిచి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో భువనగిరి పట్టణ ప్రథమ పౌరుడు కావడం సంతోషంగా ఉందన్నారు. అలాగే పట్టణంలో ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కారం చేయాలనీ చైర్మెన్‌ను కోరారు. అలాగే చైర్మెన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు ఇంత పెద్ద ఎత్తున సన్మాన సభ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని వారికి రుణపడి ఉంటానని మైనారిటీ ల ప్రతి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎండీ, ఇస్తియాక్ అహ్మద్ గయాజ్ ఉద్దీన్, సిరాజ్, ఖాజా, ఇస్లాంపూర మసీద్ కమిటీ అధ్యక్షులు జాకిర్, సభ్యులు ఎండీ, అసద్ అలీ డాక్టర్ లియకత్, సబ్ ఇన్స్పెక్టర్ నుస్రత్, మన్నాన్, బర్కత్, అలీం, అవేస్ చిస్తీ, మజహర్ ఆసిమ్, ఆసిఫ్ కామిల్, రెహాన్ షరీఫ్ రాషెద్, ఆదిల్, రిజ్వాన్ హనీఫ్, ఫయాజ్ పాల్గొన్నారు.

కూలీలు కనీస వేతనం పొందే విధంగా పనిచేయాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్



ఉపాధిహామీ పథకంలో పని చేసే కూలీలు కనీస వేతనం రూ.272 రూపాయలు పొందే విధంగా కొలతలతో కూడిన పనులు చేయాలని డిఆర్‌డిఓ కృష్ణన్ అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలు చేస్తున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయన గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలు చేసిన పనులకు కచ్చితమైన కొలతలు ఉండాలని, నర్సరీల్లో పెంచే మొక్కల పెరుగుదల 90 శాతం బ్రతికే విధంగా నర్సరీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, మొక్కల పెరుగుదలకు జీవామృతం వాడాలని, హరిత హారంలో నాటిన ప్రతి మొక్కలకు క్రమం తప్పకుండా నీళ్ల అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఏపీవో పరుశరాం, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ రాక

నవతెలంగాణ-బొమ్మలరామారం

నేడు బొమ్మల రామారం మండలం సోలిపేట, గోవిందు తండా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రానున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు గోలిపల్లి కృష్ణా రెడ్డి శుక్రవారం తెలిపారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గత ప్రభుత్వం తెచ్చిన జీ ఓ నెంబర్ 51ద్వారా, పంచాయితీ కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రస్తుత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయితీల్లో పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా, వివిధ కేటగిలలో విధులు నిర్వహిస్తున్నారని, గత ప్రభుత్వం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మెంట్ చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, జీఓ 51ద్వారా మల్టీ పర్పస్ విధానాన్ని తెచ్చి, ఉద్యోగాలకు భద్రత లేకుండా చేయటమే కాక, కేటగిరిలను రద్దు చేసి, అనుభవం లేని రకరకాల పనులను వారితో చేయించడం వల్ల, కార్మికులు ప్రమాదాలకు గురై, ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కారోబార్ మర్రిపల్లి కృష్ణ, పంప్ ఆపరేటర్, కొంపల్లి మురళి, పారిశుధ్య కార్మికులు కొంపల్లి సోమయ్య, కొంపల్లి రాజేశ్వరి, కొంపల్లి అంజయ్య లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I-ADDL DISTRICT JUDGE, YADADRI-BHONGIR DISTRICT, AT: BHONGIR
O. S. No. 93 of 2021.

Between:
Sri Gurram Anji Reddy, & Others. ...Plaintiff.
AND
Gurram Sathi Reddy, & Others. ....Defendants.

To,
21. Smt. BALAM MALLAMMA, S/o. B. Sathaiah, Aged about 68 Years, Occ Housewife, R/o.H.No.4-22, Dothigudem, H/o. Jiblakpally, Pochampally (M), Yadadri- Bhongir Dist-508 284.
22. Sri VARAKANTHAM MALLA REDDY, S/o. V. Swamy Reddy, Aged about 54 years, Occ Agriculture, R/o.Anthammagudem H/o. Jiblakpally Village, Pochampally Mandal, Yadadri-Bhongir District-508 284.
... Defendant Nos.21 &22.

Whereas the plaintiff has filed the above suit for Partition and Separate Possession, against defendants, in which the Hon'ble Court was passed orders to serve substitute service of summons to the defendant Nos.21 & 22 in the above suit. Hence you are here by directed to be present before the Court on **12.03.2024,** at 10.30 A.M., either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.

(BY ORDER OF THE COURT)
M/s.
KOMATI REDDY ANJI REDDY ADVOCATES,
H.No.4-111/3, First Floor, Lalitha Complex, Rampally X Road, Nagaram (V), Keesara (M), Medchal-Malkajgiri Dist.- 500 083
Phone No: 9542 875 129.

నవతెలంగాణ 4

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

దానా తిన్న పశువులు మృతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

దానాతిన్న కాసేపటికే మూడు బర్రెలు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన సామలేటి సైదులు(48) అనే రైతుకు చెందిన 3 బర్రెలను ప్రతిరోజూ తన వ్యవసాయ క్షేత్రం దగ్గరలో గల పశువుల కొట్టంలో గడ్డి, దాణా పెట్టి పాలు పిండేవారు. గురువారం సాయంత్రం గౌస్ నగర్ గ్రామస్తుడైన అంతటి శ్రీరాములు దగ్గర దాణా తీసుకొని వచ్చి శుక్రవారం ఉదయం అట్టి దాణాను నీళ్లలో కలిపి పెట్టి బర్రెలకు పెట్టగా కొద్దిసేపటికే అవి కిందపడి కొట్టుకుంటూ ఉండడంతో స్థానిక పశువుల డాక్టర్‌కు సమాచారం ఇచ్చారు. కానీ డాక్టర్ వచ్చి చికిత్సచేసెలోపే మూడు పశువులు చనిపోయినట్టుగా డాక్టర్ నిర్ధారించాడు. ఇట్టి దాణాను శ్రీరాములు భువనగిరి పట్టణంలోని ఎస్ఎస్ఆర్ ఫీడ్ దుకాణంలో తెచ్చాడని, రైతు సైదులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్సై వి.సంతోష్ కుమార్ తెలిపారు. కాగా పశువులకి బొల్లేపల్లి వెటర్నరీ డాక్టర్ చనిపోయిన పశువులకి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యాదాద్రి జిల్లా వాసి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ గ్రామంలో ఈనెల 2, 3, 4వ తేదీలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ యాదవ్ ఎంపికయ్యారు. ఇటీవలనే యాదాద్రి భువనగిరి జిల్లాలో 70వ జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ సెలక్షన్స్ వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుర్ర మహేందర్ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ టీంకు కెప్టెన్‌గా సెలెక్ట్ అయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా వాసి మహేందర్ యాదవ్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మెరిసిన గిరిజన ఆణిముత్యం

- ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని శీత్లతండా గ్రామపంచాయతీకి చెందిన ఇస్లావత్ కపుర పెద్ద కుమారుడు ఇస్లావ త్ హనుమ నిరుపేద కుటుంబంలో పుట్టి పెద్ద చదువులు చదివి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. జాయింట్ సీఎస్ఆర్ యూజీసీ నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షల్లో హనుమ జేఆర్ఎఫ్ (జూని యర్ రీసెర్చ్ ఫెలో), ఎస్ఈటీ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్), టీఎస్ ఎస్ఈటీ (స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్) సాధించి ఉస్మానియా యూనివర్సి టీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్లో పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్‌గా పరిశోధన చేస్తున్నాడు. ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో డిగ్రీ లెక్చ రర్, జూనియర్ లెక్చరర్, పీజీటీ ఫిజికల్ సైన్స్ హ్యాట్రిక్ ఉద్యోగాలు సాధించాడు. హనుమ హ్యాట్రిక్ ఉద్యోగాలు సాధించడంపై గ్రామస్తు లు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

లింగ వివక్షను రూపుమాపుదాం

నవతెలంగాణ-పెద్దవూర

లింగవివక్షను వ్యతిరేకించి సమ సమాజం స్థాపిద్దామని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు చలకుర్తి అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం పిలుపునిచ్చారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చలకుర్తి అంగన్వాడీ 2వ కేంద్ర లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ వివక్ష అనే ఆలోచన ఉండరాదన్నారు. ఆడ, మగ సమానమేనని అన్న భావన ప్రతి ఒక్కరిలో కలిగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శాంతమ్మ, ఆయా పద్మ, ఆశావర్కర్లు, అంగన్వాడీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

వతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ పక్కన సాయి వైశాలి న్యూట్రిషన్ సెంటర్‌ను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శుక్రవారం ప్రారంభించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య,బండమీది మల్లేష్,కొయ్యడ సైదులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ నాయకులు కామిశెట్టి భాస్కర్ గుప్తా షాపు యజమాని ఉబ్బు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్మానం



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల పట్ల ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం నిరుద్యోగులు పెద్ద కందుకూరు గ్రామ మాజీ సర్పంచ్ భీమగాని రాములు ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్యని సన్మానించి అభినందించారు. ఇంకా ఎన్నో పేద ప్రజలకు వరాలు ప్రభుత్వం తరఫున శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి జరగాలని కోరినారు.

సైకాలజీపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-దేవరకొండ



నెహ్రూ యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గిరిజన హాస్టల్ కళాశాలలో సైకాలజీ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు మనోధైర్యం కోల్పోవద్దని, దేనినైనా ఎదుర్కొనే విధంగా మానసికంగా సిద్ధంగా ఉండాలన్నారు. చిన్న చిన్న విషయాలకు మానసికంగా ఇబ్బంది పడకూడదు అన్నారు. అంతకుముందు స్వామి వివేకానందుని పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి ఆర్ సి ఓ లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్,నెహ్రూ యువ కేంద్రం అధికారి బి. ప్రవీణ్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఏ.పి లింగోటం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు నాగరాజ్ జన్మదిన సందర్భంగా శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు , సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, చెర్వుగట్టు మాజీ ధర్మకర్త. గడ్డం పశుపతి , జెరిపోతుల భరత్ , సంపంత్ పాల్గొన్నారు.

ఎంజీయూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఈ నెల 4 నుండి జరగాల్సిన ఎంజీయూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా పడ్డాయని, ఈ నెల 11 నుండి నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా జి .ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . వివిధ విద్యార్థి సంఘాల అభ్యర్థన మేరకు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి , అధికారులు చర్చించిన మీదట నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షల పూర్తి టైం టేబుల్ ను ఎంజీయూ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

యోగధ్యాన సాధనసమితి అధ్యక్షునిగా గంగాధర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామం యోగ ధ్యాన మందిర్‌లో యోగ గురువు పాలకూర్ల పాండు ఆధ్వర్యంలో యోగ సాధన సభ్యులు అందరూ కలిసి శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. అధ్యక్షులుగా గంగాపురం గంగాధర్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా పీఏసీఎస్ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా జిల్లా భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా బాతరాజు లింగస్వామి, సహాయ కార్యదర్శిగా పల్చం పాపయ్య గౌడ్ సాంస్కృతిక కార్యదర్శిగా పిట్టల శ్రీనివాస్ కోశాధికారిగా రాచకొండ శ్రీనివాస్ గౌరవ సలహాదారులుగా పున్న వసంత, దేవరకొండ శ్రీకాంత్ చారి,గోద గోవర్ధన్, రాచకొండ నర్సింహలు ఎన్నుకోబడ్డారు.ఈ ఎన్నికకు సహకరించిన యోగ గురువు పాలకూర్ల పాండు గారికి మరియు యోగ సాధకులైన గ్రామ ప్రజలంద రికీ నూతన కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటుందని నూతన అధ్యక్షులు గంగాపురం గంగాధర్ గౌడ్ తెలిపారు.

అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాదిగ కుల సాధన కోసం పని చేసిన అమరవీరుల ఆశయ సాధనే తమ లక్ష్యమని ఆ సంఘం నాయకులు జి నరేష్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల అధ్యక్షులు ఎ సుధాకర్ అధ్యక్షతన మార్చు ఒకటి సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వంగపల్లి శ్రీనువాసు నాయకత్వంలో ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణ ఉద్యమ పోరాటంలో మరణించిన మా జాతి బిడ్డల ఆశయ సాధనే లక్ష్యంగా ఉద్యమం ముందుకు వెళ ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ప్రభాకర్, శ్రీకాంత్, నర్సింగరావు, సందీప్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని కొల్లూరు గ్రామనికి చెందిన బండి అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, దశదినకర్మకు 50 కేజీల బియ్యంన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, బిక్షపతి, సతీష్, కరుణాకర్ పాల్గొన్నారు.

పేదలకు నూతన పాస్ బుక్కులు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కారం చేసి, పేదలు సాగు చేసుకున్న ప్రభుత్వ భూములకు వెంటనే నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ నిర్వహించగా ఈ వర్క్ షాప్‌కు ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ధరణి వచ్చిన తర్వాత అనేక పేదలు భూ సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచకపోగా పేదల చేతులలో సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వ భూములను అవసరాల పేరుతో అక్రమంగా గుంజుకొని పేదల పొట్టలు



కొట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనముల పేరుతో, స్మశాన వాటికల పేరుతో, రైతు వేదికల పేరుతో, గ్రామ క్రీడా స్థలాల పేరుతో భూములన్నింటినీ ఆనాటి ప్రభుత్వం తీసుకొని నానా ఇబ్బందులు పెట్టిందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములన్నింటికీ నూతన పాసుబుక్కులు ఇచ్చి వారందరికీ రైతుబంధు మరియు రైతు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ ఈనెల 15 వరకు గ్రామ గ్రామాన వ్యవసాయ కూలీల ఇండ్లు తిరిగి వారి యొక్క సమస్యల్ని అధ్యయనం చేస్తామని ఎక్కడైతే భూ సమస్యలు ఉన్నాయో వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్ కు సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ , గంగదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి, కోకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండాపురం యాదగిరి, వల్లంబట్ల శ్రీనివాసు రావు, మెతుకు అంజయ్య, బొల్లెపల్లి కిషన్, మానే సాలయ్య , మామిడి స్వరూప , రాపోతు పద్మ , నాయకులు బండారి శ్రీరాములు , యాట బాలరాజు, యాట ముత్యాలు, జనిగల నర్సింహ పాల్గొన్నారు.

అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా ఎంపికకావడం పట్ల ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం హర్షం

- అభినందలు తెలిపిన నంద్యాల, జూలకంటి, ముదిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్

పట్టణంలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం నేపథ్యంలోని నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆన్లైన్ కోచింగ్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు శుక్రవారం ప్రకటించిన ఫలితాలలో గురుకుల జూనియర్ అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా ఎక్కువ సంఖ్యలో ఎంపిక కావడం తో ఎంవిఎన్ విజ్ఞాన విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఫోరమ్ అధ్యక్షులు డా.అక్కెనపల్లి మీనయ్య హర్షం వ్యక్తం చేసినారు. ఎంపికైన వారిలో మమత బోగా, జగదాంబ, లక్ష్మన్ మేదరి, నీలకుమారి, ప్రేమలత దేశపాక, తిరుపతి రమావత్ , సవిత.టి, శిరీష, సుజాత, సునీత కాటం, చిరుమర్తి వెంకట్, దయామని ఉన్నారు. వీరి ఎంపిక పట్ల ఫోరమ్ బాధ్యులు, ఫ్యాకల్టీ మెంబెర్స్ భాస్కర్ రెడ్డి, సుల్తానా, డా. అంజిరెడ్డి, డా.వెంకటేశం, డా.కె.శ్రీనివాస్, డా.సరస్వతి, డా.కృష్ణవేణి, రామ్ మోహన్ ముక్కెర, గోపాల్ రెడ్డి, జనరల్ స్టడీస్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్ హర్షం వెలిబుచ్చారు. ఫోరమ్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన సర్వ్ ది పీపుల్ ఫౌండేషన్ బాధ్యులు గణేశ్ గూడా విజ్ఞాన కేంద్ర సేవలను అభినందించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్ర ట్రస్ట్ బాధ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, ఉద్యోగాలు పొందిన వారికి అభినందనలు తెలిపారు.

సాగర్ ఆయకట్టు గ్రామాల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

సాగర్ ఆయకట్టు గ్రామాల త్రాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. చాలా గ్రామాల్లో మంచి నీటి సమస్యతో బాధపడుతున్న పరిస్థితి ఉందన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో, చేతి పంపులు లేక గత్యంతరం లేని పరిస్థితుల్లో వ్యవసాయ బావుల వద్ద నుండి బిందెలతో బారులు కట్టి రోజంతా నీటిని తీసుకెల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో పరిస్థితి ఇంకా అధ్వానంగా తయారైందన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి జోక్యం చేసుకుని ఎడమ కాలువకు నీటి విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఖమ్మం జిల్లా మంత్రులు సాగర్ ఎడమ కాలువ ద్వారా నేరుగా పాలేరు కు తీసుక వచ్చి చెరువులు, కుంటలు నింపుకొని సాగు త్రాగు నీరు సమస్య లేకుండా చేసుకున్నారని ఉమ్మడి జిల్లా లో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి సీఎంతో మాట్లాడి ఎడమ కాలువ కింద ఉన్న చెరువులు, కుంటలు,బావులు నింపాలని లేకుంటే ప్రజలు నీటి సమస్యతో అల్లాడే పరిస్థితి ఉంటుందని తెలిపారు. కొండమీద రాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మడ్డి అంజిబాబు, గుంజ వెంకటేశ్వర్లు, గుర్రం గోపాలరెడ్డి, బొమ్మి రెడ్డి గోపిరెడ్డి, నెమ్మాది లక్ష్మీ, ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య, నకిరేకంటి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

- ఎంపీడీఓ -మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ వర్కాల మోహన్ రెడ్డి మిషన్ భగీరథ అధికారులకు, కార్యదర్శులకు సూచించారు.శుక్రవారం మండలం లోని ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ, ప్రత్యేక అధికారులకు, కార్యదర్శిలకు నిర్వహించిన సమీక్షా సమావేశం లో మాట్లాడారు.ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో వేలాది కిలోమీటర్ల ప్రధాన వాటర్ పైప్‌లైన్లు, ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం, ఇంటింటికీ నల్లాల బిగింపు పూర్తయి ప్రతీ ఇంటికి తాగునీటిని అందిస్తుందన్నారు.ప్రభుత్వ ఆశయం మేరకు ఇంటింటికీ శుద్ధమైన తాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. వేసవి రానున్నందున ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా సంబదిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రణాళికాబద్ధంగా పనిచేసి, లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు.నీటిని విడుదలచేసేటప్పుడు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన నీరు లభ్యమయ్యేలా చూసుకోవాలన్నారు. లీకేజీలు ఉంటే గ్రామపంచాయతీ నిధులు వెచ్చించి మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. పెద్ద స్థాయిలో లీకేజీలకు గాను ఎంఎల్ ఏ సహకారం తో ప్రతి మండలానికి ఆర్ డబుల్యూ ఎస్ నుంచి నిధులు విడుదల చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. హరితహారం లో భాగంగా వేసవి లో చెట్లు ఎండిపోకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల సహాయం తో నీటిని పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీలో దీర్ఘకాలికంగా నెలకొన్న పారిశుద్ధ్య వీధిదీపాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మీకి బందెల సుభాష్, ఎనగందుల రమేష్, సుంకరి సృజన్, వడ్డేమాన్ నరేందర్, కళ్లెం రాజులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 12 వార్డులలో మురికి కాలువ, చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారి ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని మున్సిపాలిటీలో భాగమైన సాయి గూడెం, బహదూర్పేటతో పాటు పలు వార్డులలో రోజులవారిగా మురుగు కాలువలను శుభ్రపరచకుండా పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగించకుండా, పారిశుద్ధ్య నివారణ చర్యలైన ఫాగింగ్ బ్లీచింగ్ చల్లకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డ్ లేకపోవడంతో పట్టణం మురికి దిబ్బగా మారిందని, ప్రధాన రహదారి వెంట ఫ్లై ఓవర్ పైన కొన్ని వార్డులలో చీకటి వేళలో వీధి దీపాలు వెలగకుండా అంధకారం అలముకుని ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. కొన్నిచోట్ల నిరంతరం లైట్లు వెలుగుతూ విద్యుత్ బిల్లు ప్రజాధనం వృధా అవడమే కాకుండా లైట్ల మన్నిక కూడా పోతుందని అన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వినతిపత్రంలో కోరారు.

రివర్ ఆస్పత్రి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- కండ్లకు గంతలు కట్టుకొని దళిత సంఘాల నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని రివర్ ఆస్పత్రిలో జరుగుతున్న అక్రమాలపై చర్య తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కండ్లకు గంతులు కట్టుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులు, ముండ్లగిరి కాంతయ్య, కోడి రెక్క మల్లయ్య తిరుమలగిరి అశోక్, తాళ్లపల్లి రవి, మొండి కత్తి లింగయ్య తిరుమలగిరి అంజి, మడుపు శ్రీను, ఇస్లావత్ సైరా నాయక్, బొప్పాయి నాగేష్, దైద రవి, వస్కుల మట్టయ్య పోతుగంటి కాశి మాట్లాడుతూ మిర్యాలగూడలో ఉన్న రివర్ ఆస్పత్రి యజమాన్యం ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని చెప్పారు. ఆస్పత్రి యాజమాన్యం రవీందర్ రెడ్డి బహిరంగంగా కులాలను విమర్శించడం ,ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరికైనా ఇదే పరిస్థితి వస్తుందనడం సరైనది కాదన్నారు. రోగులకు అన్యాయం జరిగిందని అడిగితే అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్న హాస్పిటల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శ్రీను మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సభ్యులు గుర్జ శ్రీను(45) అకాల మరణం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, పామనుగుళ్ళ అచ్చాలు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం శ్రీను భౌతికకాయాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం నాడు మరణించిన శ్రీను కు భార్య,ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న కాపర్తి నాయకులు కోనేటి రాములు,లోడె విష్ణుమూర్తి, శిరసు హన్మయ్య,రూపని ఇద్దయ్య,వీరమళ్ళ వెంకటేష్,దేశపాక సైదులు, వీరమళ్ళ చంద్రయ్య,గుర్జ బిక్షం పాల్గొన్నారు.

కోమటిరెడ్డిని కలిసిన కౌన్సిలర్ సుకన్య

నవతెలంగాణ-నకిరేకల్



ఆర్ అండ్ బి అండ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం హైదరాబాదులోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, నకిరేకల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గృహజ్యోతి జీరో బిల్లులు జారీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండలో అర్హులైన విద్యుత్తు వినియోగ దారులకు గృహజ్యోతి జీరో బిల్లులను శుక్రవారం పంపిణీచేశారు. అనంతరం విద్యుత్ అధికారులు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి జీరో బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా మున్సిపాలిటీ కార్యాలయంలో పోర్టల్ రెండు,మూడు రోజుల్లో అందుబాటులో రానున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది మరియు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

3న పల్స్ పోలియో కార్యక్రమం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

మున్సిపాలిటీ హిల్ కాలనీలోని 3వ వార్డులో గల అంగనవాడీ కేంద్రంలో ఈ నెల 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు గల తల్లిదండ్రులందరు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేడు హజ్ యాత్రికులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లే ముస్లిమ్స్ సోదరులకు ఈనెల 2 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టణంలోని అరాఫత్ మస్జిద్ (చిన్న మసీదు)లో తొలి విడత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు డివిజన్ హజ్ సొసైటీ కార్యదర్శి ఎండి.అర్షద్ ఖాన్, సభ్యులు ఇస్మాయిల్, వాజిద్, అలీంలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ తరగతులకు ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా కోరట్ల చెందిన ప్రముఖ మౌలానా మజాహర్ ఖాస్మి, హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా యాత్రికులు విధిగా హాజరుకావాలని కోరారు.

వడ్డీ రాయితీని సద్వినియోగ పరుచుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఆస్తిపన్ను వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వీరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022 -23 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న ఆస్తి పన్ను వడ్డీ పై 90 శాతం మాఫీ చేస్తూ, 10 శాతం వడ్డీతో కలిపి బకాయిలు చెల్లింపునకు జీవో నెంబర్ 101 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తూంకూంట గ్రామంలో ప్రభుత్వ ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా జీరో విద్యుత్ బిల్లును ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేకల శ్రీశైలం, నాయకులు లక్ష్మయ్య, వెంకటేశం, సలీం, సురేష్, నాగేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డీఎస్సీ

నవతెలంగాణ-నకిరేకల్



మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏటా రెండు సార్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | మార్చి 02, 2024 | www.navatelangana.com

ఇంటర్ పరీక్షల్లో 24 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్ష లో 24 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 164 మంది విద్యార్థులకు గాను 156 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.ఇస్మాయిల్ పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్న నారాయణపురం బాలికల గురుకుల కళాశాలలో 230 మంది విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 214 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి రమ పేర్కొన్నారు. రెండు కేంద్రాల్లో 494 మంది విద్యార్థులకు గాను 478 మంది విద్యార్థులు హాజరయ్యారు.

సబ్ ట్రెజరీ కార్యాలయంలో చేతివాటం

నవతెలంగాణ -తుంగతుర్తి

సబ్ ట్రెజరీ కార్యాలయంలో పైసలిస్తేనే పనిజరుగుతుందని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగులు సంవత్సరానికి సంబంధించి ఐటీ రిటర్న్ దాఖలు కోసం ఎస్‌టిఓ కార్యాలయంలో ఫామ్ 16 దాఖలు చేయాలి. దీంతో ఉద్యోగులు కార్యాలయానికి వెళితే కార్యాలయ అధికారులు వారికి చుక్కలు చూపెడుతున్నారు. పైసలిస్తేనే ఫామ్ 16 ఐటీ ఫార్మ్ తీసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైసలు ఇచ్చుకుంటేనే బిల్ పాస్ అవుతుందని అంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఎస్టీఓ పరిధిలో నాలుగు మండలాల అన్ని శాఖల ఉద్యోగులు., ఉపాధ్యాయులు తమ వేతనాల కోసం ప్రతి నెల జీతాలకు సంబంధించిన బిల్లులను సమర్పిస్తుంటారు. అయితే ఉద్యోగస్తులు ప్రతి మార్చి నెలలో వార్షిక వేతనాలకు సంబంధించి ఐటీ రిటర్న్ పత్రాలను దాఖలు చేస్తేనే ఫిబ్రవరి వేతనం అందుతుంది.దీంతో ఉద్యోగులు హౌస్,ఎడ్యుకేషన్,తదితర లోనులు తీసుకున్నవారు వాటికి ఇంట్రెస్ట్ అమౌంట్‌కు సంబంధించిన పత్రాలను ఎస్‌టిఓ కార్యాలయంలో



సమర్పించాల్సి ఉంది. ఆ పత్రాలను సమర్పించేందుకు కార్యాలయానికి వెళితే వాటిలో ఎన్నో తప్పులు ఉన్నాయని కొర్రీలు పెట్టి ప్రతి ఒక్క ఫామ్ కు ధర నిర్ణయించారు. దీంతో సంబంధిత శాఖల డీడీఓలు తప్పనిసరిగా డబ్బులను కార్యాలయంలో సమర్పించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఉద్యోగస్తులు తప్పుడు పత్రాలను సమర్పిస్తే మా కార్యాలయానికి సంబంధం లేదని అది సంబంధిత డీడీఓలే బాధ్యులవుతారని తెలుపుతున్నారు.ఉద్యోగులు సైతం తమ వంతుగా 1000 రూపాయలు నుండి 1500 రూపాయలు కార్యాలయంలో సమర్పించి చేతులు దులుపుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. మరికొందరు ఉద్యోగులు ఐటీ నుండి తప్పించుకోవడం కోసం నాన ఇబ్బందులు పడుతూ తప్పుడు ఐటీ ఫార్మ్‌ను సమర్పిస్తున్నారని విశ్వసనీయ సమాచారం.వీటిని దృష్టిలో పెట్టుకుని ఎస్‌టీఓ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే మీ బిల్ పాస్ అవుతుందని చెప్పడంతో తప్పని పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వాల్సి వస్తుందంటున్నారు.

ఎస్‌టీఓ విద్యాసాగర్ వివరణ

కార్యాలయంలో ఎలాంటి అవినీతి జరగడం లేదు. కార్యాలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తున్నాను.,పడని వారు కావాలని కొంతమంది నా మీద ఇలాంటివి సృష్టిస్తున్నారు.

ఇంటర్ విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావొద్దు

- డీఐఈఓ దస్రు నాయక్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావద్దని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని డీఐఈఓ దస్రు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో టెలి మానస్ హెల్ప్ లైన్ నంబర్లు 14416, టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416 ను ప్రదర్శించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ ఇచ్చిన సూచనలను ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాటించాలని సూచించారు. కళాశాలల్లో, పరీక్షా కేంద్రాల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు వత్తిడి కి లోను కాకుండా ప్రిన్సిపాల్ లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల వత్తిడి కి లోనయ్యే విద్యార్థులు టెలిమానస్, తెలంగాణ హెల్ప్ లైన్ నెంబర్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్య నిపుణుల ద్వారా తగు సూచనలు పొంది ఆందోళన చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

దాతలు నిరుపేదలను ఆదుకోండి

- సీఐ అట్టి వెంకటయ్య

నవతెలంగాణ-చండూర్

ఆర్థికంగా ఉన్నవారు నిరుపేద ప్రజలను ఆదుకోవాలని సీఐ అట్టి వెంకటయ్య అన్నారు. స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆ స్కూల్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను సీఐ పంపిణీ చేసి మాట్లాడారు. నాలుగు పైసలు సంపాదిస్తే అయిన వారిని మర్చిపోతున్న ఈ రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. మానవుడు భూమి మీదకు వచ్చేటప్పుడు ఏమి తీసుకుని రాడని...మరణించేటప్పుడు ఏమి తీసుకెళ్లడని.... ఉన్నంతవరకు పేదలకు సేవ చేస్తూ



బతకాలని అన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ ఉద్యమకారుడు శిరంశెట్టి శ్రీధర్ బాబు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణమూర్తి, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-మిర్యాలగూడ

జన మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ మలగం రమేష్ కోరారు. శుక్రవారం సీతారామపురంలోని 44 వ వార్డులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. జనయేత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్ రమణారెడ్డి, కృష్ణా, ఖాసిం,యాదగిరి, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, సందీప్, షాహీర్, సాయి, హఫీజ్ ఉద్దీన్ సాబ్, అవిరెండ్ల సందీప్, ఉమా, మేఘన, నవ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రయివేటు లెక్చరర్స్

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చొరవ తీసుకున్నందుకు ఎమ్మెల్యే మందుల సామేలును శుక్రవారం ప్రయివేటు లెక్చరర్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య , ఆ ఫోరం మెంబర్ వృక్షశాస్త్ర లెక్చరర్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికైన రజియా సుల్తానా

నవతెలంగాణ-మిర్యాలగూడ



చదువులో అత్యంత ప్రతిభ చూపి... పాఠశాల కళాశాలలోనే కాకుండా... ఉద్యోగ ప్రవేశాలలో ప్రతిభ చూపి ఒకేసారి మూడు ఉద్యోగాలకి ఎంపికయింది. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు నివాసి అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా.ఆర్ అండ్ బి రిటైర్డ్ ఎంప్లాయ్ అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా చిన్నతనం నుండే చదువులో అత్యంత ప్రతిభ కనబరుస్తూ వచ్చింది. కేజీబీవీ కాంట్రాక్ట్ ఎంప్లాయ్‌గా పనిచేస్తూనే రజియా సుల్తానా పోటీ పరీక్షలు రాసింది. కాగా ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్‌గా, పిజిటి టీజీటీ గా సోషల్ విభాగంలో ఎంపికైంది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావటం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సుష్మకు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



చిట్యాలటౌన్ : మండలంలోని పెద్ద కాపర్తికి చెందిన సిలువేరు సుష్మ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించింది. తాజాగా వెలువడిన గురుకుల ఫలితాల్లో సుష్మాకి జూనియర్ లెక్చరర్ తో పాటు పీజీటీ,టిజిటి ఉద్యోగాలు వచ్చాయి. సుష్మ విజయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జాల స్వప్నకు రూ.లక్ష ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని తొండల్వై గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త జాల ఉపేందర్ గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే ఉందని గ్రామ మాజీ సర్పంచ్ కుశల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి సాదిక్ అలీ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించి ఉపేందర్ సతీమణి స్వప్నకు శుక్రవారం లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్వప్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నిమిషం నిబంధనను ఎత్తేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఇంటర్ పరీక్షలకు నిమిషం నిబంధన ఎత్తేయాలని పీడీఎస్‌యూ నాయకుడు అంబటి నవీన్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా అయన విలేకరులతో మాట్లాడుతూ నిమిషం నిబంధనతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉచిత బస్సు వల్ల బస్సులతో చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పరీక్షల సమయంలో అన్ని గ్రామాలకు సజావుగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు గురిచేసిన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రాజవరానికి పల్లె వెలుగు బస్సులు నడపాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రం నుంచి రాజవరం వరకు పల్లె వెలుగు బస్సులు నడపాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ,మాజీ సర్పంచ్ పోలెపల్లి సైదమ్మ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆ గ్రామ ప్రజలు ఆగ్రామంలో మహా శివరాత్రి రోజు జరిగే మల్లప్ప జాతరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈజాతరకు హైదరాబాద్ నుండి ,ఆంధ్రా నుంచి అలాగే వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని అన్నారు.



ఈ జాతరకు నల్గొండ, మిర్యాలగూడ, డిపోల నుంచి బస్సులు నడపాలని అన్నారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నా , ప్రతి పల్లెకు పల్లె వెలుగు నడపలేక పోవడంతో గ్రామీణ మహిళలకు అందని ద్రాక్ష గా ఈ పథకం మారడం బాదాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్య దర్శి బుర్రి సైదయ్య ,యుటిఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాందుపాషా , చెన్నబోయిన చినలక్ష్మయ్య చింతకాయల వెంకన్న ,పిల్లి మల్లికార్జున్ ,లక్ష్మయ్య, కామేశ్వరి ,పద్మ తదితరులు ఉన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సంవత్సరాలుగా నడిరోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్నా పట్టించుకొని పరిష్కరించే వారే లేరు. వడ్డేపల్లి గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలోని (గడ్డమీద) నివాస గృహాల నుండి వచ్చే మురుగునీరు వెళ్లడానికి డ్రైనేజీ కాలువ లేకపోవడంతో ఆ మురుగు నీరు మొత్తం హైదరాబాద్ ప్రధాన రహదారి డబుల్ రోడ్డుపైకి చేరి రోడ్డు మొత్తం విస్తరించుకొని సుమారు అర కిలోమీటర్ వరకు ప్రవహిస్తున్నాయి. ఈ మురుగు నీరు వలన ప్రయాణికులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా దోమలు ఎక్కువ కావడంతో అక్కడ నివాస గృహాల వారు తరచూ రోగాలుగారిన పడుతున్నారు.

మురుగునీరు కాలువ నిర్మించాలి: ఊరిపాక వెంకటయ్య (కాలనీవాసి)

ఎస్సీ కాలనీ ప్రధాన రహదారి వెంట మురుగునీరు కాలువ లేకపోవడంతో గత ఐదు సంవత్సరాలుగా రోడ్డుపై నిలబడే మురుగునీరు వలన దుర్వాసన, దోమలతో ఇబ్బందులు ఎదుర్కొని రోగాల బారిన పడుతున్నాం. రోడ్డుపై మురుగు నీరు నిలువ ఉండి వాహనాలు వెళ్లే క్రమంలో పక్కన వెళ్లే వాహనాలపై, నడిచి వెళ్లే వారిపై పడుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ డ్రైనేజీ నిర్మించి ఈ కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలి.

ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా శ్రీ రామ కవచం నాగరాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని నవజీవన హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీరామ కవచం నాగరాజును ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షనిగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక హైదరాబాదులో గల ఉస్మానియా యూనివర్సిటీలోని, ఉస్మానియా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ రామిరెడ్డి ఆడిటోరియంలో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జరిగింది. నాగరాజు ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, జిల్లా సెక్రెటరీ గాదే రవీందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కల్చర్ సెక్రటరీ షేక్. అహమ్మద్, ట్రస్మా ఫేస్ టు అధ్యక్షులు కందుల మధుసూదన్ రెడ్డి, కరస్పాండెంట్లు దేవిడ్, అరుణ్, రామిరెడ్డి, అశోక్, రాంబాబు, రియాజ్, పిట్టల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, వేణు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ మరో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌కు చెందిన షేక్ ఆసిఫ్ మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. టిఆర్ఈ ఐఆర్‌బి జూనియర్ లెక్చరర్(గణితం) ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 23వ ర్యాంకు సాధించి ఉద్యోగం పొందారు. గత వారం ప్రకటించిన పిజిటి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 80 వ ర్యాంకుతో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ లో ఉద్యోగం సాధించారు. దీనితో పాటు టీజీటీ మాథ్స్ ఫలితాల్లో కూడా 1:2 సెలక్షన్ అయ్యాడు. పంచాయతీ కార్యదర్శుల విధులు నిర్వహిస్తూ మరో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఆసిఫ్ జూనియర్ లెక్చరర్‌గా వెళ్తానని తెలిపారు. తల్లిదండ్రులు, భార్య, సోదరులు, మిత్రుల ప్రోత్సాహంతో పాటు నకిరేకల్ లో స్టడీ హాల్ సదుపాయం కల్పించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్, వాసవి ఫౌండేషన్ సహకారం అందించిందని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అగు నీలకంఠం లక్ష్మమ్మ భర్త సాగరయ్య, నివాసం బాపూజీనగర్, మిర్యాలగూడ పట్టణం, నల్లగొండ జిల్లా-508207 సూచనల మేరకు ఇచ్చు ప్రకటన ఏమనగా,

విక్రయ దస్తావేజు నెం: 5646/2019 తేదీ. 07-06-2019 ద్వారా సంబంధించినటువంటి ఓపెన్ ప్లాట్ యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం : 5087/2008, తేదీ. 03-11-2008, SRO, Miryalaguda. ఇట్టి డాక్యుమెంట్ నా క్లయింట్ బాపూజీనగర్ అనగా తన నివాసం నుండి యం.ఆర్.ఓ. ఆఫీస్ దగ్గరకి ఆటోలో వస్తుండగా నా క్లయింట్ యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది.

సదరు ఆస్తి యొక్క వివరాలు :

మిర్యాలగూడ మున్సిపాలిటీ, మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ ఆఫీస్, మిర్యాలగూడ మండలం, బ్లాక్ నెం: 34, సర్వే నెం: 797, ఖాళీ స్థలం విస్తీర్ణం 242 చదరపు గజములు గల దస్తావేజు.

హద్దులు :

ఉత్తరం : పిన్నపరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి గారి స్థలం
దక్షిణం : సేనావత్ బాలు గారి స్థలం
తూర్పు : కాలువ రోడ్డు
పడమర: 18 అడుగుల వెడల్పు గల రోడ్డు

ఇట్టి దస్తావేజు దొరికినచో నా క్లయింట్‌కు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయముపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో తిరిగి ఆధారాలతో వారు 7 రోజులలో ఈ క్రింద తెలుపిన వివరాలకు సంప్రదించండి.

సీహెచ్. పద్మయ్య,
అడ్వకేట్,
మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా.
సెల్ : 96687 23127.

మహారాజశ్రీ గౌరవ జడ్జి కుటుంబ న్యాయస్థానం, ఖమ్మం
ఎఫ్.సి.ఓ.పి. నెం. 296/2023

పిటీషన్ :
బైరంకొండ హేమలత ....వాది
మరియు
బైరంకొండ క్రిష్ణ ....ప్రతివాది

నోటీసు

టు,
బైరంకొండ కృష్ణ, తండ్రి : గోవర్ధన్, వయస్సు : 35 సం.లు, వృత్తి : ప్రైవేటు ఉద్యోగి, నివాసం : సిరికొండ గ్రామం, మోతె మం॥, సూర్యాపేట జిల్లా.

పైన తెలిపిన వాది, ప్రతివాది అయిన మీపై విడాకుల మంజూరు కోరుతూ పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు **దీ. 8.4.2024న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని దీ. 8.4.2024న ఉ.గ. 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

మంద సురేష్
ఖమ్మం న్యాయవాది, ఖమ్మం.
దీ.01-3-2024 సెల్ : 9989079363

భూమి దస్తావేజు పోయినది

నేను అనగా మిడతపల్లి ముత్తయ్య, తండ్రి: నర్సయ్య, గ్రామం. పర్సాయపల్లి, మండలం. జాజిరెడ్డిగూడెం మరియు జిల్లా సూర్యాపేట. తేదీ. 29-02-2024 గురువారం రోజున ఖమ్మం నుండి సూర్యాపేటకి ద్విచక్ర వాహనం మీద వస్తుండగా నా యొక్క భూమి దస్తావేజు పోయినవి. దస్తావేజు నెం: 2008/2001. ఎవరికైనా కనపడిన లేదా దొరికిన క్రింది నెంబర్‌కు సమాచారం అందించగలరు. ఫోన్ నెంబర్: 9849490290.

కాంగ్రెస్ పాలనంతా అవినీతిమయం

- లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలి
- ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం బ్రిజేష్ పాఠక్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



బీజేపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పాలన అంతా అవినీతి మయమై కుంభకోణాలతో నిండిపోయిందని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం బ్రిజేష్ పాఠక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప యాత్ర ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సరైన చర్యలు తీసుకోలేదని, దేశ ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నమైందని, టెర్రరిస్టు దాడులతో శాంతిభద్రతలు లోపించాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పేద కుటుంబంలో పుట్టి కష్టాలు తెలిసినవాడు కనుకనే గత పది సంవత్సరాలుగా వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా పేద ప్రజలు కోసయ ముఖ్యంగా మహిళల గౌరవం కోసం శౌచాలయాలు కట్టించారని, మునుపెన్నడూ లేని విధంగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారన్నారు.ఆర్థిక సహాయం కోసయ సంవత్సరానికి ఆరువేల రూపాయలు కిసాన్ సమాన్ నిధి కింద అందించడం ఒక్క నరేంద్ర మోడీ కే సాధ్యమన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో ప్రజలందరూ బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముఖ్ శ్రీవర్ధన్ రెడ్డి, సహ ప్రముక్ మన్మథ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్, కాసం వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, జితేందర్ కుమార్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలీమాధుసుదన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, అసెంబ్లీ ఇంచార్జ్ ప్రదీప్, రాష్ట్ర ఎస్సీ మోర్చా సభ్యులు పోతేపాక సాంబయ్య, నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచంలో దేశాన్ని బలహీనంగా మార్చిన కాంగ్రెస్

- బీజేపీ విజయసంకల్పయాత్ర ఇన్‌చార్జి శ్రీవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-కోదాదరూరల్

దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలో భారతదేశాన్ని బలహీన దేశంగా మార్చిందని నల్గొండ పార్లమెంటు విజయ సంకల్పయాత్ర ఇన్‌చార్జ్ శ్రీ వర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాత్ర కోదాడకు చేరుకున్న సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు 9.5 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుని తింటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ. భాగ్యరెడ్డి,గార్లపాటి జితేంద్ర కుమార్,కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ,కనగాల వెంకటరామయ్య మన్మథ రెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, బండారు ప్రసాద్,యాద రమేష్, ఓరుగంటి. కిట్టు, చిలుకూరి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీరో విద్యుత్ బిల్లుల పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణం గాంధీనగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి కింద అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు బిల్లులను సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు వినియోగం చేసిన ప్రతి గృహ యజమానికి జీరో బిల్లును అందిస్తున్నట్లు విద్యుత్తు అధికారులు తెలిపారు. జీరో బిల్లును పొందిన గృహ యాజమానులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

బంగారు లక్ష్మణ్‌కు నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు పాదరాజు ఉమ శంకర రావు ఆధ్వర్యంలో స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు బంగారు లక్ష్మణ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ బంగారు లక్ష్మణ్ సేవలు మరువలేనివన్నారు. బాల్యం నుండే జాతీయ భావాలు పుంజుకొని అనేక ఉద్యమాలు చేసి కార్మిక నాయకుడిగా ఎలక్షన్ బోర్డ్ మెంబర్గా రైల్వే బోర్డు మెంబర్గా రాష్ట్ర జాతీయ అధ్యక్షుడిగా అనేక బాధ్యతలు నిర్వహించి జాతీయ వాదాన్ని తెలంగాణలో విస్తరింపడంలో తన వంతు పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, నీలం రమేష్, రత్నపురం బలరాం జనగాం నరసింహ, పంచద్దుల బలరాం, భాస్కర్, పద్మయ, మాధురి, మల్లిక, నర్సింహ, నరేష్ పాల్గొన్నారు.